Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 176 | Saturday : 21.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :176 | శనివారం 21 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్: 9440815774



# అరెస్ట్ చేద్దామా... వద్దా?

## మధనంలో రేవంత్ సర్కార్



- కేటీఆర్ అరెస్టుకు రంగం సిద్ధమవుతున్నట్లే అన్న ప్రచారం
- ఇప్పటికే రెండు సార్లు విచారణకు హజరైన కేటీఆర్
- అయితే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ లాభనష్టాలను అంచనా వేసుకునే ఏ పనైనా చేస్తాయన్నది మాత్రం వాస్తవం.
- 'ఫార్ములా ఈ ఆపరేషన్స్' తో కలిసి 4 సంవత్సరాలపాటు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎఫ్ఈఓ, గ్రీన్‌కో గ్రూప్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

ఫార్ములా ఈ రేసు నిర్వహణలో అక్రమాలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ రెండోసారి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించింది. కేటీఆర్ అరెస్టుకు రంగం సిద్ధమవుతున్నట్లే అన్న ప్రచారం తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా సాగుతోంది. అయితే ఇది కాంగ్రెస్ కుట్రలో భాగమని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా బీఆర్ఎస్ పార్టీ చెబుతుంటే; అవినీతిని వెలికి తీసి, పారదర్శక ప్రభుత్వం తమదని, అందులో భాగమే ఈ విచారణలని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. అయితే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ లాభనష్టాలను అంచనా వేసుకునే ఏ పనైనా చేస్తాయన్నది మాత్రం - మిగతా3లో

## వారిని ఓ కంట కనిపెట్టండి

- డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం..
- అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని
- సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి
- వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోం
- ఇది ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదు



వైఎస్ జగన్ పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పర్యటనలో వైసీపీ పార్టీ నేతలు చంపేస్తాం, నరికేస్తాం అంటూ బహిరంగంగానే విధ్వంసం సృష్టించడంపై.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అనుమతులు లేకుండా డీజేలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు నిబంధనలు తుంగలో తొక్కి ఇరువురు వ్యక్తుల మరణానికి కారణమైనందుకు ఇప్పటికే పోలీసులు చర్యలకు దిగారు. అల్లర్లకు కారణమైన వారిపై వరసగా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని - మిగతా3లో



## ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం

- ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారు
- రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణం
- ప్రజాసేవ చేయకపోతే ప్రశాంతంగా పడుకోలేను: మోదీ
- ఎన్డీయే హయాంలోనే బిహార్ అభివృద్ధి దిశగా సాగుతోంది
- "బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ.

## యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం

- యోగా మన సంస్కృతి, మన సంపద
- శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిద్దాం
- విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే నుంచి దీనికి నాంది పలుకుదాం
- ప్రధాని మోదీ సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్‌లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం:**

యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం చేరుకున్నారు. జిల్లా నాయకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడారు. "యోగా మన సంస్కృతి, మన సంపద. శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిద్దాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే నుంచి దీనికి నాంది పలుకుదాం. ప్రధాని మోదీ సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్‌లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం. వారసత్వంగా వచ్చిన యోగాను మనమంతా ఆచరించటంతో పాటు భవిష్యత్ తరాలకూ అందిద్దాం" అని పిలుపునిచ్చారు.



## ఆంగ్లం సిగ్గుచేటు కాదు.. విద్యార్థుల అభివృద్ధికి ఊతం

- ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష నేర్చుకోవాలి
- భాజపా, ఆర్ఎస్ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని.. సమానత్వాన్ని సాధించడం ఇష్టం లేదు
- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక వచ్చాక స్పందిస్తా



- కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం
- డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తాం
- న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయి
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆయనకు సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే - మిగతా3లో



## ఎయిర్‌స్పేస్ తెరిచిన ఇరాన్

- ఢిల్లీకి రానున్న 1,000 మంది భారతీయ విద్యార్థులు
- శుక్రవారం అర్ధరాత్రి చేరిన తొలివిమానం
- ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేత

# వివెల్ లోకనాథం ప్రథమ వర్ధంతి వేడుకలు

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
శ్రీకాళహస్తి జిల్లా పరిషత్ బాయ్స్‌హై స్కూల్ 1985-1986 విద్యా సంవత్సరం పూర్వవిద్యార్థులు అందరూ కూడా గతించిన స్నేహితుడు విఎల్ లోకనాథం యొక్క జ్ఞాపకాలు స్మరించుకుటు శుక్రవారం శ్రీకాళహస్తి సంస్కరణ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు శ్రీకాళహస్తీ శ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మ కర్తలమండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. విఎల్‌లో కనాథం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినరూ. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడు తూ ఒక పెద్ద కుటుంబంనుంచివచ్చినాడు విఎల్ లక్ష్మణ స్వామి విఎల్ అమృత స్వామి ఇది ఒక ఉమ్మడి కుటుంబం శ్రీకాళ హస్తిలో ఇంతటి ఉమ్మడి కుటుంబం ఉంది, అంటే అది ఒక లోకనాథం కుటుంబం మాత్రమే అటువంటి కుటుంబంనుంచి వచ్చిన లోకనాథం ఎంతమంది స్నేహి తుడినీ సంపాదించుకోవడం అరుదైన విషయం ఇంతమంది స్నేహితుల మధ్య లో సంస్కరణ సభ జరగడం,అది లోకనాథంకి మాత్రమే జరిగింది తెలియజేశారు. లోకకి నాకూ ఉన్న సంబంధం గతంలో 1987 సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివేరోజుల్లో నవ జ్యోతి నాగార్జున ఫ్యాన్స్‌అసోసియేషన్ టౌన్ ప్రెసిడెంట్ నేను ఉంటే సెక్రటరీగా విఎల్‌లోకనాథం ఉండే వాడు ఆ విధంగా ఆ రోజు నుంచి నాతో ప్రయాణం చేస్తూ వచ్చేవాడు. లోకనాథం ఒక మంచి హృదయం కలిగిన వ్యక్తి నాయకత్వాలు ఉండే వ్యక్తి పదిమందికి సహాయం చేసే గల వ్యక్తి అటువంటి వ్యక్తి భౌతికంగా దూరమైనాడు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను. వాళ్ల మిత్రులకి అందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ఇటువంటి మిత్రులు ఉండడం అరుదైన ఘటన ఇటువంటి మిత్రులు అందరూ కూడా లోకనా థంకి సహాయ సహకారాలు అందించారు. వారి కుటుంబానికి కూడా సహాయ సహకారలు కూడా అందించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో లోకనాథం కుటుంబ సభ్యులు విఎల్ నారాయణ, నాగరాజు, విఎల్ జస్వంత్, స్నేహితులు పసుపులేటి శ్రీనివాస్ కుమార్, శెట్టిపల్లి సురేష్, నాసర్ ఖాన్, ఎస్.ఎం షరీఫ్, సుబ్రహ్మణ్యం, రమణ, ఎయిర్టెల్ మణి నాయుడు, విజయ్ భాస్కర్, భాస్కర్, సూరి, అంజూర్ దినకర్, రూపేష్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## 99 టీవీ రిపోర్టర్ రోహిత్ జన్మదిన వేడుకలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్ జూన్ 20:**
కుప్పం నియోజకవర్గ 99 టీవీ రిపోర్టర్ రోహిత్ జన్మదిన వేడుకలను కుప్పంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కుప్పం ప్రజాశక్తి విలేకరి కన్నన్ ఆధ్వర్యంలో రోహిత్ ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుప్పం ప్రెస్ క్లబ్ ఇంచార్జిగా రోహిత్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో రోహిత్ మిత్ర బృందం ఉదయ్ రెడ్డి, కృష్ణంరాజు, ప్రమోద్, సునీల్, హరి, హరీష్, ఆర్ముగం, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## గజరాజుల బారి నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించండి

పంటపొలాలను, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోండి..
అటవీశాఖ అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:**
ఇటీవల కాలంలో.. చిత్తూరు పార్లమెంటు పరిధిలో.. గజరాజులు బీభత్సం సృష్టిస్తున్న నేపథ్యంలో, అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. వారి ప్రాణాలకు భద్రత కరువైంది. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులు గ్రహించి, రైతుల రక్షణకు కల్పించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సంబంధిత అధికారులకు సూచించారు. అదే సమయంలో ఏనుగుల బారి నుండి పంట పొలాలు, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో అడవులకు సమీపంలో ఉన్న పంట పొలాల పై గజరాజులు విరుచకపడుతూ బీభత్సం సృష్టిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. శుక్రవా రం ఢిల్లీ నుంచి స్పందించారు. ఏనుగుల రాకను అడ్డుకు నేందుకు ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టినా,ఏదో మార్గాన అడవులనుంచి ఏనుగులు జనావాసాల్లోకి వస్తూ అలజడి సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. అటవీశాఖ అధికారులు కూడా ఆమేరకు జాగ్రత్తలు తీసుకుంటున్నా.. గజరాజులు తమ ఉనికినిచాటుతూ రైతన్నలను భయభ్రాంతులకుగురి చేస్తున్నాయని అన్నారు. దీంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొందరు రైతులైతే ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడుకునేందుకు తమ ప్రాణాలనే ఫణంగా పెడుతూ,వారి కుటుంబాలను వీధిన పడేస్తున్నారని ఎంపీ దగ్గుమళ్ళ ఆవేధన వ్యక్తం చేశారు. ఏనుగుల దాడుల నుంచి తమకు రక్షణ కల్పించాలని రైతులు తనకు మొరపెట్టుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇదే అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం ద్వారా సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అటవీశాఖ అధికారులు కూడా గజరాజుల బారి నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించాలని, ప్రాణనష్టం జరగకుండా చూడాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

## కడ ఆధ్వర్యంలో "యోగాంధ్ర" కార్యక్రమం

### కుప్పంలో సుమారు 2 లక్షల మందితో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు 2025



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:**
కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగాంధ్ర" పేరుతో యోగాకార్యక్రమం 21జూన్ 2025 నా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం ప్రజలలో ఆరోగ్యస్ఫూర్తిని పెంపొందించడానికి, శారీరక మానసిక సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయబడుతోంది. కుప్పంపట్టణంలోని ఎన్‌టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రధానకార్యక్రమం నిర్వహించబడనుంది. ఇందులో సుమారు 5,000 మందికి పైగా పాల్గొననున్నారు. ప్రత్యేకత ఏమిటంటే, ఈ యోగా కార్యక్రమం కుప్పం నియోజకవర్గంలోని దాదాపు1000 కేంద్రాల్లో జరుగనుంది. ఈ కేంద్రాల ద్వారా సుమారు 2 లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొనను న్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకతగా నిలబెట్టే అంశం ఏమిటంటే, కడ ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రతికేంద్రంలోని డేటాను రియల్ టైమ్‌లో సేకరించి పర్యవేక్షిస్తున్నారు. 1,000 కేంద్రాల నుంచి సమాచారాన్ని సమర్థవంతంగా సమన్వయం చేయడం ద్వారా ఈ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించబడుతోంది.

## యోగేంద్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### మాజీ ఎమ్మెల్యే ఎస్. సి. వి నాయుడు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
శ్రీకాళహస్తి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశ యంతో ముందుకుపోతున్న శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎస్సివి నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 21న విశాఖపట్నంలో జరుగుతున్న యోగేంద్ర దినోత్సవ సందర్భంగా మాజీ శాసనస భ్యులు ఎస్సీవి నాయుడు నివాసంలో శనివారం యోగేంద్ర కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ వినాయుడు పాల్గొని ఆయనతోపాటు నియోజవర్గంలో నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొంటారు. విజయవంతం చేద్దామని ఎస్.సి.వి యూత్ తెలియజేశారు.

### నిత్య యోగా సాధనతో వ్యక్తిత్వ వికాసం సాధ్యమంటూ

## విద్యార్థులకు పిలుపునిచ్చిన బీసీఎస్ విద్యాసంస్థల చైర్మన్





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
11వ అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా కుప్పం డిగ్రీ కళాశాలలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసిఎస్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక, శారీరక ఒత్తిడి ఎక్కువగా వుంది దీనిని అధిగ మించడానికి యోగా సాధన ఉత్త మమైన మార్గమని దీనిని ప్రతి ఒక్కరు ఆచారించాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. వైస్ చైర్మన్‌సాగర్ రాజు మాట్లాడుతూ నిత్యయోగసాధన ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ డి.సుధారాణి, అధ్యాపక బృందం యోగా ఆసనాలు, ప్రాణాయమం చేశారు.

## నిత్య యోగా సాధనతో వ్యక్తిత్వ వికాసం సాధ్యం

### సాయిబాబా విద్యాసంస్థల కరస్పాండెంట్



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్20:**
నిత్య యోగాసాధనతో వ్యక్తిత్వ వికాసం సాధ్యమని పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం సాయిబాబా స్కూల్‌లో 11వ అంతర్జాతీయ యోగాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ యాస్మిన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీప్రపంచంలో మానసిక, శారీరక ఒత్తిడి అధికంగా ఉందని దీన్ని అధిగమించడానికి యోగా సాధన ఎంతో ముఖ్యమన్నారు. కరస్పాం డెంట్ రవికుమార్ మాట్లాడుతూ నిత్య యోగా సాధన ద్వారా వ్యక్తిత్వ వికాసం పొంద వచ్చునన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ యాస్మిన్, రజియా, అఖిల, నవ్య అధ్యాపక బంధం యోగ ఆసనాలు, ప్రాణమాయం చేశారు.

## ఇంటి దొంగతనాల నేరస్థుడు అరెస్ట్



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
శ్రీకాళహస్తిలో రాత్రిపూట ఇంటిలో దొంగతనం చేస్తున్నటువంటి నిందితుడని టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వివరాలు కావడి సోమశేఖర్ కావడి కృష్ణ వయస్సు 29 సంవత్సరాలు అను అతని పీలేరు సబ్ జైల్ నుంచి పిటి వారెంట్ మీద రాజ ఏ.జే .సీ.జే కోర్టు శ్రీకాళహస్తి వారి వద్ద హాజరు పరచడం అయినది. ఈ సందర్భంగా టూటౌన్ సిఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఇతను గత సంవత్సరము కైలాసగిరి కాలనీ, జర్నలిస్టు కాలనీలో రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టబడిన దొంగతనం కేసులో పట్టుబడి శుక్రవారం శ్రీకాళహస్తి సబ్ జైలు నందు 14 రోజుల రిమాండ్ నిమిత్తం కోర్టు వారు పంపడం జరిగింది అని అన్నారు. ఈ కేసు దర్యాప్తులో కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

### చదువుకున్న యువతీ యువకులకు

## ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**గంగాధర నెల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:**
చదువుకున్న యువతి యువకులకు ఉపాధి కల్పించడమే కూటమీ ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శుక్రవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో గంగాధర నెల్లూరు మండలం జడ్పీ హైస్కూల్ ఆవరణంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు సుమారు 20 కంపెనీలకు సంబంధించిన ఇంటర్వ్యూ నిర్వహించారు ఈ ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి అపాయింట్మెంట్ లెటర్లను అందించడం జరిగింది. అలాగేఇంటర్వ్యూ లో కొంతమంది అపాయింట్మెంట్ కాకపోతే వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి అపాయింట్మెంట్ ఇచ్చే బాధ్యత కూడా కంపెనీ వారు తీసుకుంటారని తెలిపారు అలాగే మన గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల్లో చదువుకున్న యువతి యువకులు 500 మంది ఇంటర్వ్యూలో పాల్గొనడం, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు బిజెపి నియోజకవర్గా అధ్యక్షుడు రాజేంద్రన్ జనసేన నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్ మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్ ఎస్ఆర్ పురం మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు యాదవ్ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ మాజీ సర్పంచ్ కుప్పయ్య, జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు, ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు జయరాజ్ ఐటీ డీపీ యువ నాయకుడు దశరాజు లోకేష్ జగదీష్ నాయుడు,మధు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్

### రెండు వాహనాలు స్వాధీనం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలో అంతర్ రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగ ముఠా అరెస్ట్ టూ టౌన్ సిఐ నాగార్జునరెడ్డి పోలీస్‌స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వివరాలు పేరు ఆదంశా, వయసు 37 సంవత్సరాలు తండ్రి పేరు: అబ్దుల్ హకీం తిరుపూర్ జిల్లా, తమిళనాడు వృత్తి డ్రైవర్ ఆదంశా అనే నిందితుడు పొట్టిశ్రీ రాములు నెల్లూరు జిల్లాకు చెందిన మరొక వ్యక్తితో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో మోటార్ సైకిళ్లను దొంగతనం చేసి వాటిని చెన్నైలో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఇటీవల శ్రీకాళహస్తి 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు సందర్భాల్లో మూడు మోటార్ సైకిళ్లను దొంగలించినట్లు తెలుస్తోంది. దొంగతనం చేసిన వాహనాల్లో తిరుగుతూ మళ్లీ దొంగతనానికి యత్నిస్తున్న సందర్భంలో శ్రీకాళహస్తి 2 టౌన్ ఇన్స్పెక్టర్ డి.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వాహన తనిఖీల్లో నిందితులను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆదంశాతో పాటు వచ్చిన మరో నిందితుడు మోటార్ సైకిల్ వదిలి పారిపోయాడు. ఆదంశాను పోలీసులు అరెస్ట్ చేయడంతో పాటు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, వీరిద్దరూ కలిసి గతంలో శ్రీకాళహస్తి పరిధిలోని బహదూరపేట ప్రాంతంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్‌ను దొంగిలించినట్లు విచారణలో వెల్లడైంది. పారిపోయిన నిందితుడుని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుళ్లు అరుణ్ కుమార్, బాబు, నందకుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సార్ నాకు మండల అధ్యక్ష పదవి కావాలి

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**



ఎస్ఆర్‌పురం మండలం ఎస్ఆర్‌పురం గ్రామానికి చెందిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కీర్తిశేషులు భూపతి నాయుడు కుమార్తె కవిత శుక్రవారం గంగాధర్ నెల్లూరు మండలంలో మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొనడం జరిగింది ఆ కార్యక్రమం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సార్ నేను ఎస్ఆర్ పురం మండలం చెందిన మహిళను నాకు ఎస్ఆర్‌పురం మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్ష పదవి నాకు అవకాశం కల్పించండి నేను తెలుగుదేశంపార్టీలో క్రియాశీలకంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశాను ఈసారి ఎస్ఆర్‌పురం మండల అధ్యక్ష పదవి కవిత అనే నాకు మహిళకు అవకాశం కల్పించండి అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కోరారు. ఉన్నట్లుండి అధ్యక్ష పదవి కావాలని కోరడంతో.. అక్కడున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు అవాక్కు గురయ్యారు.

## యోగాతోనే ఆరోగ్యం



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్20:**
ఎస్ఆర్ పురం. మండలంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల గంగమ్మ గుడి పాఠశాల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగాశుక్రవారం విద్యార్థులతో వ్యాయామ దర్శకుడు ఏం. లోకనాథం యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. కళావతి మాట్లాడుతూ శరీరం ఆరోగ్యంగా, దృఢంగా ఉంటేనే మనము మనకర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించగలము. శరీరానికి, మనసుకు అవినాభావ సంబంధం కలదు. మన మనసును స్థిరంగా ఉంచాలంటే మన ప్రాచీనులు మనకందించిన సాధన ప్రక్రియ యోగము. యోగ చేయడం వలన దీర్ఘాయుషు పొందవచ్చు, వివిధ రకాలవ్యాధుల నుండి మనం రక్షించు కోవచ్చు. కనుక ఐక్యరాజ్యసమితి జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం ఇది మనకెంతో గర్వకారణం అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు పద్మశ్రీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అరెస్ట్ చేద్దామా... వద్దా?

-మొదటిపేజీ తరువాయి

వాస్తవం. లండన్‌కు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్' తో కలిసి 4 సంవత్సరాలపాటు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎఫ్‌ఈఓ, గ్రీన్‌కో గ్రూప్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. మొదటి రేసు 2023 ఫిబ్రవరి 11న జరిగింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 10న రెండో విడత రేసు జరగాల్సి ఉంది. కానీ 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రెండో రేసును ప్రభుత్వం రద్దు చేసింది. ఒప్పందంలోని షరతులను కాంగ్రెస్ సర్కార్ తప్పుబట్టింది. ఆర్థిక లావాదేవీలలో అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా విదేశీ కంపెనీకి రూ. 55 కోట్లు చెల్లించారని ఈ రేసును రద్దు చేసింది. దీనికి కారణమైన అధికారులను, నాటి మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసి విచారణకు పిలిపించిందిమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా కేటీఆర్ ఈ మొత్తాన్ని హెచ్ఎండీఏ ద్వారా చెల్లింపులు జరపాలని ఆదేశించారని, క్యాబినెట్, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా ఈ లావాదేవీ జరిగిందన్నది ఆరోపణ. అంతే కాకుండా, ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నప్పుడు, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోలేదన్నది మరో ఆరోపణ. సరైన అనుమతులు తీసుకోకపోవడం వల్ల హెచ్ఎండీఏకు రూ. 8.06 కోట్లు అదనపు పన్నుల భారం పడిందని ఏసీబీ తన ఫిర్యాదు పత్రంలో పేర్కొంది. దీనిపై ఇప్పటికే ఏసీబీ రెండు సార్లు మాజీ మంత్రి కేటీఆర్‌ను పిలిపించి విచారణ జరిపింది. అయితే ఈ కేసులో ఏ పార్టీకి ఏం లాభం, ఏం నష్టం జరుగుతుందో చూద్దాం.బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని, ఇందులో కేసీఆర్ కుటుంబ సభ్యులు భారీగా లబ్ధిపొందారని కాంగ్రెస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. తాము అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులపై విచారణ జరుపుతామని ప్రతీ వేదికపైనా చెప్పారు. అందుకు అనుగుణంగా, ఓ వైపు కాళేశ్వరం ప్రాజెక్టుపైన, విద్యుత్ కొనుగోళ్ల విషయంలో కేసీఆర్ పైన, హరీశ్ రావు పైన; ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేటీఆర్ పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటీసులు జారీ చేసి విచారణ జరిపింది. ఇది ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నామని చెప్పుకోవచ్చు. తాము చెప్పినట్లే పారదర్శకమైన పాలన అందిస్తున్నామని ప్రజలకు చెప్పుకునే అవకాశం కలుగుతుంది. పాలనలో జరిగే లోపాలను ఈ రాజకీయపరమైన కేసుల ద్వారా కప్పి పుచ్చడమే కాకుండా, ఇతర అంశాలపై ప్రజల మనసులు మళ్లించే వెసులుబాటు ఉంటుంది. అంతే కాకుండా, ఓటుకు నోటు కేసు విషయంలో తనను జైల్లో పెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకారం తీర్చుకున్నట్లవుతుంది. తద్వారా తన రాజకీయ శత్రువులకు స్పష్టమైన సంకేతం పంపే వీలు కలుగుతుంది. దీని ద్వారా ప్రతిపక్ష నేతలను, పార్టీలో తనకు పోటీగా ఉండే నేతలపైన సీఎం రేవంత్ రెడ్డి పైచేయి సాధించే వీలుంటుంది.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, పార్టీలో ట్రబుల్ షూటర్ హరీశ్ రావుపై కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం, అందులో అవినీతి జరిగిందని రేవంత్ సర్కార్ ఆరోపణలు, మరోవైపు లిక్కర్ కేసులో కవిత జైలుకు వెళ్లి రావడం గులాబీ పార్టీని గుక్కతిప్పుకోలేకుండా చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఫార్ములా ఈ రేస్ కార్ వ్యవహారంలో కేసు నమోదు కావడం పార్టీని తీవ్ర నిరాశలోకి నెడుతోంది. పార్టీలో నెంబర్ టూ నేతపై కేసులు, విచారణ పార్టీ ప్రతిష్ఠను దెబ్బ తీస్తాయి. కేటీఆర్ ప్రతిష్ఠకు మచ్చగా మారవచ్చు. పార్టీ కార్యకర్తలు నైతికంగా దెబ్బతింటారు. ఇలాంటి కేసులు, న్యాయస్థానాల చుట్టూ తిరగడంపై దృష్టి పెట్టాల్సి వస్తుంది. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, బలోపేతం చేసే వ్యూహాలకు పదునుపెట్టే సమయం ఉండదు. మానసిక ఒత్తిడికి గురికావాల్సి వస్తుంది. ఇవన్నీ వ్యక్తిగతంగా కేటీఆర్ కు, పార్టీ భవిష్యత్తుకు నష్టం కలిగించే అంశాలు. ఈ కేసుల నుంచి బయటపడితే కేటీఆర్ కు పెద్ద ఎత్తున ప్రజల సానుభూతి లభిస్తుంది. అన్యాయంగా కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం జైలుకు పంపిందన్న ప్రజల సానుభూతి కేటీఆర్ పై వెల్లువెత్తుతుంది. కాంగ్రెస్ రాజకీయ వేధింపులు అని ఆ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేక భావజాలాన్ని రేకెత్తించవచ్చు. "జైలుకెళతా" అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో ఆయన లీడర్‌షిప్‌ను బలోపేతం చేయవచ్చు. ఈ కేసులో తన తప్పు లేదని ఆధారాలు చూపి బయటపడితే ఆ పోరాట పటిమ వల్ల కేటీఆర్ పటిష్టమైన నాయకుడిగా మరింత ఎదిగే అవకాశం ఉంది. ఈ విచారణలను ఎదుర్కోవడం వల్ల బలమైన నాయకుడిగా రూపొందడం జరుగుతుంది.తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ అధికార మార్పిడి చోటు చేసుకున్న తర్వాత జరుగుతున్న రాజకీయాలివి. ఇందులో అవినీతి జరిగిందా లేదా అన్నది పక్కన పెడితే, ప్రతీకార రాజకీయాలకు మాత్రం ఇది మూలంగా చెప్పవచ్చు. ప్రతిపక్షాలను బలహీనపర్చడానికి అధికార పక్షం వాడే ఆయుధంగా రానున్న రోజుల్లో ఈ కేసులు మారవచ్చు. ఒకవేళ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఇలాంటి కేసులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ కీలక నేతలు సైతం సిద్ధపడాల్సి వస్తుంది. ఈ వ్యవహారం అంతా తెలంగాణ రాజకీయాలపైన, రాజకీయ నాయకుల భవిష్యత్తుపైన తీవ్ర ప్రభావం చూపే అవకాశం రానున్న రోజుల్లో ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కేబినెట్ చుట్టూ కాళేశ్వరం

**కరీంనగర్ :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ... కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ వేదికపై తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇస్తూ, ఈ ఆరోపణలను ఖండించారు.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ?స్టేజ్ నీటిపారుదల పథకంగా గుర్తింపు పొందింది. గోదావరి నదిపై నిర్మితమైన ఈ ప్రాజెక్టు, తెలంగాణలో 18.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 టీఎంసీల తాగునీరు, 16 టీఎంసీల పారిశ్రామిక నీటిని అందించడానికి రూపొందించబడింది. 2016లో భూమి పూజతో ప్రారంభమై, 2019లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని జాతికి అంకితం చేశారు. అయితే, ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.80 వేల నుంచి రూ.1.47 లక్షల కోట్లకు పెరగడం, అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నిర్మాణ లోపాల ఆరోపణలు వివాదాస్పదమయ్యాయి.



**కేబినెట్ ఆమోదం.. వివాదం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందని ఆరోపించడం రాజకీయ రగడకు కారణమైంది. ఈ వ్యాఖ్యలు, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పారదర్శకత లేకుండా నిర్ణయాలు తీసుకుందనే సందేశాన్ని ఇవ్వడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తాయి. దీనికి సమాధానంగా, ఈటెల రాజేందర్, కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణం దేశంలో ఎక్కడా జరగలేదని, అలాంటి ఆరోపణలు నిరాధారమని వాదించారు. ఈటెల, అప్పటి కేబినెట్‌లో ఉన్న ముగ్గురు మంత్రులు (ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నవారు) స్పష్టత ఇవ్వగలరని సవాల్ విసిరారు.ఈటెల రాజేందర్, కేసీఆర్ కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి నిర్ణయం కేబినెట్‌లో చర్చించబడిందని, ఆమోదం పొందిందని గట్టిగా చెప్పారు. ఈ వాదనలు, ప్రాజెక్టు నిర్మాణంలో పారదర్శకత ఉందని, అన్ని చట్టబద్ధమైన ప్రక్రియలు పాటించబడ్డాయని సూచిస్తున్నాయి. అయితే, ఈటెల సవాల్‌లోని "దేశంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటన ఉందా?" అనే ప్రశ్న, ఈ ఆరోపణల చుట్టూ రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయనే అభిప్రాయాన్ని బలపరుస్తోంది.రేవంత్ రెడ్డి ఆరోపణలు, బీఆర్ఎస్ ప్రభుత్వంపై అవినీతి, అక్రమ నిర్ణయాల ఆరోపణలను బలపరచడానికి భాగంగా కనిపిస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ విచారణ, నిర్మాణ లోపాలు, అవినీతి ఆరోపణలతో కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ వ్యాఖ్యలు రాజకీయంగా బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికి ఉద్దేశించినవిగా అర్థమవుతోంది. అయితే, కేబినెట్ ఆమోదం లేని నిర్మాణం అనే ఆరోపణకు స్పష్టమైన ఆధారాలు లేని పక్షంలో, ఇది కేవలం రాజకీయ విమర్శగానే మిగిలే అవకాశం ఉంది.ప్రస్తుతం, జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, డిజైన్ లోపాలు, ఆర్థిక అంశాలపై విచారణ జరుపుతోంది. ఈ కమిషన్ ఇప్పటికే ఇంజనీర్లు, రిటైర్డ్ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి సాక్ష్యాలు సేకరించింది. కేసీఆర్, హరీశ్ రావు, ఈటెల రాజేందర్ వంటి రాజకీయ నాయకులను కూడా విచారించింది. ఈ విచారణ ఫలితాలు, కేబినెట్ ఆమోదం సహా ప్రాజెక్టు నిర్ణయ ప్రక్రియలోని సత్యాసత్యాలను వెల్లడి చేయవచ్చు.డిజైన్ మార్పులు: ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరంగా రీడిజైన్ చేయడం, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బ్యారేజీ స్థలం మార్చడం.ఆర్థిక అంశాలు: రూ.1.47 లక్షల కోట్ల వ్యయం, కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లుల చెల్లింపు.నిర్మాణ లోపాలు: మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన బ్లాకులు, ఇసుక కొట్టుకుపోవడం వంటి సమస్యలు.

కాళేశ్వరం వివాదం, తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న శక్తి ప్రదర్శనలో ఒక భాగంగా కనిపిస్తోంది. కాంగ్రెస్, ఈ ప్రాజెక్టును బీఆర్ఎస్ అవినీతికి ప్రతీకగా చిత్రీకరిస్తూ, ప్రజల్లో తమ పాలనా సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. మరోవైపు, బీఆర్ఎస్, కాళేశ్వరం ప్రాజెక్టును తమ పాలనలో సాధించిన గొప్ప విజయంగా చూపించి, ఈ ఆరోపణలను రాజకీయ కుట్రగా పేర్కొంటోంది. ఈటెల రాజేందర్, బీజేపీ నేతగా ఉంటూ బీఆర్ఎస్‌కు మద్దతుగా మాట్లాడటం, రాజకీయ సమీకరణాల్లో మరో కోణాన్ని జోడిస్తోంది.

# హైదరాబాద్ నగరంలో మరో ఫ్లై ఓవర్.

**హైదరాబాద్ :** హైదరాబాద్ ట్రాఫిక్‌కి గుడ్‌బై చెప్పే రోజులు దగ్గరపడుతున్నాయి. ఒకేసారి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే ఫ్లైఓవర్‌లు, ర్యాంప్‌లు, అండర్‌పాస్‌లు హైదరాబాద్ నగర రూపాన్ని మార్చేస్తున్నాయి. తాజాగా, కొండాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు వెళ్లే మార్గంలో 'శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్' నిర్మాణం పూర్తి కావచ్చింది. ఈ నెల 28వ తేదీన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రస్తుత నగర పరిస్థితుల్లో ఇది చాలా మంచి వార్తగా నగరవాసులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు ఇది సాఫ్ట్‌వేర్ కారిడార్‌లో బిగ్ రిలీఫ్‌గా మారనుంది. ఈ ఫ్లైఓవర్‌కు మాజీ మంత్రి, ప్రజాకవి, మాస్ నాయకుడిగా గుర్తింపు పొందిన పి. జనార్దన్ రెడ్డి (పీజెఆర్) పేరు పెట్టడం మరో విశేషం. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన ఈ నేత పేరు మీదుగా ఓ ప్రధాన మార్గాన్ని అభివృద్ధి చేయడం పీబీఎన్ఆర్ మిత్రులకు గర్వకారణంగా మారింది. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రత్యేకతలు ఇవే ఇది సుమారు 2 కిలోమీటర్ల పొడవునా నిర్మించబడింది. హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అమలు చేస్తున్న వ్యూహాత్మక రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద రూ.172 కోట్ల వ్యయంతో ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి మధ్య ట్రాఫిక్ క్లియర్‌గా సాగేందుకు ఇది కీలకం కానుంది. ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడమే కాకుండా, దాని పరిసరాల్లో సుందరీకరణ పనులు, స్ట్రీట్ లైటింగ్, సోషల్ వాల్ ఆర్ట్ వంటి వాటిని కూడా త్వరగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. అలాగే, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా అన్ని పనులను జూన్ 28కి ముందు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మొత్తం ఎన్ని ఫ్లైఓవర్లు ఉన్నాయంటే? ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 35కి పైగా ఫ్లైఓవర్లు ఉన్నాయి. వీటిలో చాలావరకు ఎూఖీఆఅఖ కింద నిర్మించబడ్డవే. గత ఏడేళ్లలో హైదరాబాద్ ట్రాఫిక్ స్మార్ట్‌గా మారడానికి జీహెచ్ఎంసీ, ఊఖీఆఅఒలు ఎంతో కీలకంగా పనిచేశాయి. 2024 చివరి నాటికి మరో 8-10 ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, అండర్‌పాస్‌లు పూర్తి కానున్నాయి. దీని ద్వారా ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. గచ్చిబౌలి మధ్య ప్రయాణ సమయం 20 నిమిషాల నుంచి 5 నిమిషాలకు తగ్గే అవకాశం ఉంది. రోజు ప్రయాణించే లక్షలకు పైగా ఐటీ ఉద్యోగులకు ఊరట లభించనుంది. సమీప ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోకి రాకపోకలు సులభం కానున్నాయి. ట్రాఫిక్ వల్ల వృథా అయ్యే ఇంధనం, సమయాన్ని ఆదా చేస్తుంది. వాహనాల వేగాన్ని తగ్గించకుండా నిరీక్షణ లేకుండా ప్రయాణించేందుకు వీలవుతుంది. ఫ్యూచర్ హైదరాబాద్ ? ఫ్లైఓవర్ హబ్! హైదరాబాద్ ఇప్పుడు మెట్రో, మల్టీలెవల్ జంక్షన్, స్మార్ట్ ఫ్లైఓవర్‌ల నగరంగా పేరుగాంచుతోంది. రాబోయే రోజుల్లో మెట్రో రూట్లతో పాటు, రింగ్ రోడ్డు ప్రాజెక్టులతో పాటు మరిన్ని స్మార్ట్ కనెక్టివిటీలు వచ్చే అవకాశాలున్నాయి. ఫ్లైఓవర్‌లు వేగంగా పూర్తవుతున్న తీరును చూస్తే.. ట్రాఫిక్‌తో వేదన భరించాల్సిన రోజులు ముగిసినట్టే అనిపిస్తుంది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా అడుగులు వేస్తోంది జీహెచ్ఎంసీ. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రారంభంతో నగరంలోని ముఖ్య మార్గాల్లో రద్దీ తగ్గుతుంది. ముఖ్యంగా ఐటీ హబ్ పరిధిలో ఇది కీలకమవుతుంది. హైదరాబాద్ నగరాన్ని వరల్డ్ క్లాస్ మాడల్‌గా తీర్చిదిద్దేందుకు జరుగుతున్న ఈ మార్పులు నిజంగా అభినందనీయమని నగరవాసులు అంటున్నారు.

## ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోం

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. ఢిల్లీలో ఇవాళ(శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఎవరితోనూ తాము వివాదం కోరుకోవడం లేదని.. ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణాజిల్లాలో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్‌ఓసీకి తాను అడిగినందుకు మాజీ మంత్రి హరీష్‌రావు తప్పుపడుతున్నారని.. ఆయన వాదనలో పస లేదని చెప్పారు. 2023లో కేంద్రానికి హరీష్‌రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు. తెలంగాణలో తమ ప్రాజెక్ట్‌లు పూర్తయి, పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకున్న తర్వాతే ఆంధ్రప్రదేశ్ వారి ప్రాజెక్ట్‌ల గురించి ఆలోచించాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నీళ్లు, నిధుల పేరిట మోసపూరిత సెంటిమెంట్‌ని గతంలో బీఆర్ఎస్ నేతలు అడ్డుపెట్టుకున్నారని.. ఇప్పుడు జలాలను సంజీవని అని భావిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని మండిపడ్డారు. గతంలో ఏపీకి అన్ని హక్కులు రాసిచ్చారని ఆరోపించారు. రాయలసీమను రత్నాలసీమ చేస్తానని మాజీ సీఎం కేసీఆర్ అన్నారని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 50 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించారని చెప్పారు. ఈ ఏడాదిలో తెలంగాణలో పండిన అత్యధిక పంటలకు కాళేశ్వరం నీళ్లకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచింది కేసీఆర్, హరీష్‌రావులే అని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. తెలంగాణ ధాన్యాగారంగా మారేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో సంబంధం లేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల హక్కులను కేసీఆర్, హరీష్‌రావే ఏపీకి రాసిచ్చారని ఆరోపించారు. జలవివాదాలు పెట్టుకోవడం తమ విధానం కాదని స్పష్టం చేశారు. చర్చలతోనే సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. జూలై 6, 7 తేదీల్లో మరోసారి ఢిల్లీలో పర్యటిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీష్‌రావే అని ఆరోపించారు. అధికారం కోల్పోయిన అసహనంలో హరీష్‌రావు ఉన్నారని విమర్శించారు. తాను కేంద్రమంత్రులను కలిసే ఒకరోజు ముందే కిషన్‌రెడ్డి కలిశారని చెప్పారు. కేటీఆర్‌కు కిషన్‌రెడ్డి లైజనింగ్ అధికారిగా పనిచేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని మోదీ, అమిత్‌షా అన్నారని గుర్తుచేశారు. కేబినెట్ నిర్ణయం తర్వాతే కాళేశ్వరం కట్టారని ఎంపీ ఈటల రాజేందర్ చెబుతున్నారని అన్నారు. ఏది నిజమో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక వచ్చాక స్పందిస్తా

-మొదటిపేజీ తరువాయి

తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్.. గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.


## వారిని ఓ కంట కనిపెట్టండి

-మొదటిపేజీ తరువాయి

ఉపముఖ్యమంత్రి పవన్ పోలీసులకు ఆదేశమిచ్చారు. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని సూచించారు. జగన్ ఓదార్పు పర్యటనలో వైసీపీ నేతలు సృష్టించిన హడావుడి అంతా ఇంతా కాదు. 2029లో తాము అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరికేస్తామంటూ పుష్ప డైలాగులతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమయ్యారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ ఘాటుగా స్పందించారు. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి..వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని అన్నారు. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. ఎవరైనా చట్ట ప్రకారం నియమనిబంధనలను పాటించేలా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా స్పందించారు. కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించదని.. కచ్చితంగా అలాంటివారిపై రౌడీ షీట్లు తెరిచి అసాంఘిక శక్తులను అదుపు చేస్తామని అన్నారు. అశాంతిని, అభద్రతను కలిగించేవారికి మద్దతుగా అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడుతున్నవారి పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారిని ఓ కంట కనిపెట్టాలని పోలీసులను ఆదేశించారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయకపోగా.. వారిని సమర్థించేలా మాట్లాడేవారి నేరమయ ఆలోచనలను చేసేవారిని ప్రజలంతా గమనించాలి కోరారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోకూడదని పేర్కొన్నారు.

## కేశువులు రెడ్డి కుటుంబని అన్ని విధాల ఆదుకుంటాం

### ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా.వి.ఎం థామస్



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
కర్ణాటక రాష్ట్రంలో హుస్కోట వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వెదురుకుప్పం మండలం ఆళ్ళు మడుగు గ్రామనికి చెందిన కే.కేశువులు రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులను ఓదార్చిన ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ తెలుగుదేశంపార్టీ నుంచి 5 లక్షల రూపాయలు హార్థిక సహాయం, ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి వైద్యఖర్చులు త్వరలో మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెదురు కుప్పం నాయకులు లోకనాథ్ రెడ్డి మోహన్ మురళి,సుధాకర్ రెడ్డి సుధాకర్ దామోదర్ రెడ్డి భాస్కర్ నాయుడు, భాస్కర్ రెడ్డి మహేష్ చిన్నంరెడ్డి విజయ సింహారెడ్డి నాగరాజు రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జననం నుంచి మరణం వరకు అనేక సేవలతో నిత్యం

## ప్రజలతో మమేకమైన గొప్ప చరిత్ర రెవెన్యూశాఖదే



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్ 20:** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యాలయం చుట్టు ప్రదక్షణ చేసే సంప్రదాయానికి స్వస్తి చెప్పండి. రెవెన్యూ దినోత్సవంలో వరదయ్యపాలెం తహశీల్దార్ సుధీర్ రెడ్డి సందేశం .వరదయ్యపాలెం తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కోసిపంచి పెట్టారు. నిత్యంప్రజలతో మమేకమై అందు బాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తహశీల్దార్ సుధీర్ రెడ్డి రెవెన్యూ ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. మనిషి పుట్టిన నాటి నుంచి మరణం వరకు వివిధ ధృవీకరణ పత్రాలు, భూసమస్యలు, ఇంటి పట్టాలు రేషన్ కార్డులు వివిధ సంక్షేమ పథకాలను మంజూరులో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న రెవెన్యూశాఖలో పని చేస్తున్నందుకు గర్వపడుతూ ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తహశీల్దార్ సుధీర్ రెడ్డి రెవెన్యూ ఉద్యోగులు వీఆర్వోలను సిబ్బందిని కోరారు.

## వైయస్ షర్మిల రెడ్డి సభను జయప్రదం చేయండి

### డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:** శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి జూన్ 23వతారీకు సోమవారం నాడు మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక ఆ.ర్జి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరుగు జిల్లా సమీక్ష సమావేశమునకు హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజక వర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, ఉపాధ్యక్షులు శబరి రాజన్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, కోశాధికారి వేలు,శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి,రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకుతోట రాహుల్, ఆంటోనీ, శ్రీకాళహస్తి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్, ఆసిఫ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌లో ప్రత్యేకపల్లె పండుగ పై విచారణ

### తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ అధికారి పర్యటన



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,** ఇందిరానగర్‌లో నిర్వహించిన ప్రత్యేక పల్లె పండుగ పై అధికారులు విచారణ చేపట్టారు. తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఇంజి నీరింగ్ అధికారి రామ్ మోహన్ స్వయంగా సందర్శించి పలు అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పండుగ సందర్భంగా ఏర్పాట్లు, ఖర్చులు, నిర్వహణపై లోతుగా పరిశీలించారు. విచారణలో పలు కీలకమైన అంశాలను గుర్తించిన అధికారులు, వాటిపై త్వరలో జిల్లా ఉన్నత అధికారికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల నేపథ్యంలో ఈ పరిశీలన చేపట్టినట్లు సమాచారం. స్థానిక ప్రజలు కొన్ని అవకతవకలపై ఆరోపణలు చేయగా, వాటి స్థితిగతులపై సమగ్రంగా అవగా హన చేసుకున్నారు .పల్లె అభివృద్ధి పేరిట జరిగే కార్యక్రమాలు పారదర్శకంగా, ప్రజలకు లాభపడేలా ఉండాలనే ఉద్దేశంతో ఈ విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విచారణలో అర్జీదారు ఆశా, పిఆర్ఏఈ నాగరాజు, ఇంచార్జి హేమ, ఈ ఏ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

దివంగత కామ్రేడ్ వై తారకనాథ్ వర్ధంతి సందర్భంగా

# అన్నదాన కార్యక్రమం

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**



శ్రీకాళహస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ వ్యవస్థాపకులు దివంగత కామ్రేడ్ వై తారక్ నాథ్ 21వ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, కోవనూరు, ఎ సి బి, స్కిట్, దేవస్థానం బ్రాంచ్ స్టాఫ్ సంయుక్తంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ మేనేజర్లు మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ జనరల్ సెక్రెటరీగా పనిచేస్తూ స్వర్గస్తులైన కీ.శే కామ్రేడ్ వై తారకనాథ్ యూనియన్‌కు ఎనలేని సేవలు అందించారాని కొనియాడారు. ఆయన జ్ఞాపకార్ధంగా ప్రతి సంవత్సరము పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా శ్రీకాళహస్తి ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ నందు అన్నదాన కార్యక్రమాన్ని సుమారు రెండు వందలమంది పేదలకు అన్నదానం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## షికారుల విద్యార్థులకు చేయూతనిచ్చిన ప్రసాద్

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**



వెదురుకుప్పం మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ షికారి కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సహృదయంతో శ్రీలక్ష్మి బ్రాంచెస్ అధినేత ప్రసాద్ (పచ్చికాపల్లం) విద్యా సామాగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు కోరిక మేరకు సుమారు 45 మంది విద్యార్థులకు ఒక సంవత్సరానికి సరిపడ్డ విద్యా సామాగ్రిని 13000/- రూపాయల నిధులు తో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయు లు, విద్యార్థులు, తల్లిదండ్రులు శ్రీలక్ష్మి బ్రాంచెస్ అధినేత ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ మైనింగ్ పై కఠిన చర్యలు తప్పవు



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:** అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్చేపట్టి, రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. వరదయ్యపాలెం మండలంలో మైనింగ్ అధికారులు పలుచోట్ల తనిఖీ నిర్వహించారు. మైనింగ్ చట్టాలను ఉల్లంఘిస్తూ భూములను విక్రయించి అక్రమ మైనింగ్‌కు దారి తీసిన భూస్వాములు, అలాగే అటువంటి భూములను కొనుగోలు చేసి మైనిం గ్ జరిపిస్తున్న వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. ప్రజల ఆరోగ్యంపై, పర్యావరణంపై దీని ప్రభావం తీవ్రంగా ఉండడంతో, ఇలాంటి అక్రమ కార్యకలాపాలను సహించేది లేదని అధికారులు తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి, అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న యంత్రాలను సీజ్ చేసినట్టు సమాచారం. భవిష్యత్‌లో ఈ రకమైన చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడకుండా జాగ్రత్తపడాలని, లేకపోతే శిక్ష నుంచి తప్పించుకునే వీలుండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, రెవిన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన బిజెపి నాయకులు



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:** తిరుపతిజిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం బిజెపి నాయకులు. జనసేన నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాళహస్తి నియోజవర్గంలో బిజెపి రాష్ట్రకార్యదర్శి కోలా ఆనంద్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు, ఆర్, మురళి, జనసేన నాయకులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, తడ, శ్రీనివాసులు, పసుపులేటి, విజయ్ కుమార్, ఆర్ కే, శీను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో జనసేన నాయకుల సంబరాలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:** శ్రీకాళహస్తి జనసేనఅధినేత పవన్‌కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా చిత్తూరుజిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని జిల్లా కార్యాలయంలో జనసేన కార్యకర్తలు, వీర మహిళల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కొట్టెసాయి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ చెయ్యని విధంగా 9.6 కోట్ల రూపాయల కష్టార్జితాన్ని ప్రజల కోసం ఇచ్చిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని,తాను ఎంచుకున్న పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేస్తూ కేంద్రం నుండీ వచ్చే నిధులు నేరుగా పంచాయితీలకు అందించి అవినీతికితావు లేకుండా పార దర్శకంగా గ్రామాల అభివృద్ధికి సహకరి స్తున్నారు అన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు పక్కదారి పట్టించే పరిస్థితి ప్రజలందరూ గమనించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఏ పార్టీ సర్పంచ్‌లు ఉన్నా ప్రతి పంచాయతీకి సమానంగా నిధులు కేటాయించి గ్రామా భివృద్ధికి దోహదంచేస్తూనే సర్పంచ్, ఎంపీ టీసిలను తలెత్తుకునేలా చేసిన ఘనత పవన్ కళ్యాణ్ ది అన్నారు. అటవీశాఖ మంత్రిగా ఎవరూచూపనంత చొరవచూపి ఆంధ్ర రాష్ట్రంలో పలుచోట్ల ఏనుగులు వలన ప్రజలకు ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలుగజేస్తున్న సందర్భంలో కర్ణాటక రాష్ట్రాన్ని ఒప్పించి కుంకి ఏనుగులు మన రాష్ట్రానికి తెచ్చిన ఘనత పవన్ కళ్యాణ్‌ది అని కొనియాడారు. జనసేన పార్టీ నూటికి నూరుశాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించి భారతదేశ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించిందన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి సంబంధిత శాఖలకు వన్నెతెచ్చేలా పరిపాలన అందించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు, అన్నారు.ఈ కార్యక్రమంలో గరిక పాటి చంద్రశేఖర్, ఇర్ల చిరంజీవి, ఢిల్లీ బాబు, బద్రి, పగడాల ప్రతాప్, అరిగెల వేణు, వీర మహిళ కవిత,పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, లక్ష్మణ్, ప్రదీప్ కుమార్, మహేష్, ముని చంద్ర, ముని కుమార్, రమేష్ బాబు, వెంకటేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత సర్పంచును అవమానించిన కూటమి ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని సిపిఎం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:** పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని స్థానిక బస్టాండ్ నందు సిపిఎం డాక్టర్ చంద్ర ఆద్వర్యంలో నిరసనలు చేశారు. దళితుడు కాబట్టి స్టేజ్ ఎక్కొద్దు అన్న ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఏపీలో దళిత సర్పంచ్‌ను అవమానించిన కూటమి ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని కూటమి ఎమ్మెల్యే నిర్వహించిన సదస్సులో మొదటగా సర్పంచ్‌ను వేదికపైకి రావాలని ఆహ్వానించిన ఎమ్మెల్యే అతను ఒక ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తి అని పక్కనే ఉన్న టీడీపీ నాయకురాలు వారించడంతో వేదిక కిందే ఆపేసిన కూటమి ఎమ్మెల్యే పార్థసారథి. వీరిపై ప్రభుత్వం చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర, మొబైల్ షాప్ వాసు అల్లిపూల మునిరత్నం అల్లిపూల గంగరాజు జి రమణప్ప జి హరి కురప్పల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన ఉన్మాదులను అరెస్ట్ చేయాలి



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:** అన్నమయ్యజిల్లా పీలేరుభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక బాస్‌కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం చాలా బాధాకరం విషయమని, గతంలో కూడా కె. వి పల్లిమండల కేంద్రం లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడువేలును కొంతమంది దండగలు ధ్వంసంచేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య,గుండ్లూరు రవీంద్ర,ముల్లంగి గురవయ్య,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే చింతల



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:** అన్నమయ్య జిల్లా పీలేరు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు అభివృద్ధికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు జడ్పిటిసి ఏటి రత్నశేఖర్ రెడ్డి.ఎంపీటీసీ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు బంగారం గిన్నెబొట్టు బహుకరణ



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు దాత బంగారం గిన్నెబొట్టును బహుకరించారు. చౌడేపల్లికి చెందిన నాగేశ్వరరావు దంపతులు దాదాపు రూ 35 వేలు విలువ చేయు బంగారం గిన్నెబొట్టును ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు అందించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అలంకరించారు. దాతలను ఆలయం మర్యాదలతో అమ్మ వారి దర్శన భాగ్యం కల్పించి ఘనంగా సత్కరించారు. ఆలయ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల సమావేశం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:** చౌడేపల్లి మండల గ్రామ కమిటీ అధ్యక్ష కార్యవర్గ సమావేశం బోయకొండ వద్ద జరిగింది. పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి వర్యులు చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల అద్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) అధ్యక్షతన చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచా యతీ నందు గ్రామకమిటి అధ్యక్ష కార్య వర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమానికీ ముఖ్య అతిధులుగా నియోజకవర్గ పరిశీలకులు దేవి రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరము కొత్తగా ఎన్నుకోబడినగ్రామా కమిటీ అధ్యక్షులను కమిటీ సభ్యులను సత్కరించి వారికి దిశ నిర్దేశం చేసి పార్టీ బలోపేతానికి క్రుషి చేసే విధంగా సలాహాలు సూచనలు తెలియజేసారు. కార్యక్రమములో మండల నాయకులు కార్య కర్తలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వయంభు వైష్ణవి మాతకు పంచామృతాభిషేకం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:** చౌడేపల్లిమండలం పుదీపట్లగ్రామానికి చెందిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం ఉదయాన్నే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం రంగురంగుల పూల అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. పిఎల్ కొత్తూరు గ్రామానికి చెందిన ఎర్రం రెడ్డి, మాధవి ఉభయ దారులుగా పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రేమ జంటకు పెళ్లి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:** మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రేమ జంటకు వివాహం జరిగింది. పెద్ద కొండా మరికి చెందిన సుధాకర్ చారాలకు చెందిన శ్రావణిలు గత కొన్నాళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇరువురు పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నారు. దీంతో రెండు కుటుంబాల వారు అడ్డు పడతారనే ఉద్దేశంతో స్థానిక పోలీస్ స్టేషను ఆశ్రయించారు. ఇరువురు మేజర్లు కావడంతో మాల మహానాడు సమక్షంలో వివాహం జరిపించారు. పోలీస్ స్టేషన్కు సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రేమ జంటను కలిపారు మాల మహానాడు నాయకులతో పాటు శ్రావణి తండ్రి శంకరప్ప హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కొత్తపల్లి మనీ నియోజకవర్గ ఇన్చార్జి కృపామని నాయకులు గుట్టరెడ్డి శేఖర్ సురేష్ ఎల్లకుంట్ల మనీ, ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143